బీజేపీతోనే సంక్షేమం సాధ్యం: ఈటల


యాప్రాల్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్, నాయకులు

అల్వాల్: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు బీజేపీతోనే సాధ్యమని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం యాప్రాల్‌లో ఇంటింటికీ వెళ్లి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వెయ్యాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలంటే నరేంద్రమోదీ మళ్లీ ప్రధానమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ సత్యనారాయణబాబు, అర్‌కె.శ్రీనివాస్, భానుప్రకాష్, ధనలక్ష్మీ, ప్రసన్న, రమణరెడ్డి, రమేష్‌గౌడ్, పర్వతాలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో...

గౌతంనగర్: ఈటల మంగళవారం గౌతంనగర్ డివిజన్ ఇందిరానెహ్రూనగర్‌లో ఇంటింటికి వెళ్లి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఆశీర్వదించండి.. అందుబాటులో ఉంటా:

మల్కాజిగిరి: రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే అందుబాటులో ఉంటానని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ బీజేఆర్‌నగర్, దుర్గానగర్ ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈటల మాట్లాడుతూ కేంద్రంలో మరోమారు మోదీ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. అనంతరం బుడగ జంగాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రవణ్, సునీతాయాదవ్, బాలచందర్‌గౌడ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంక్షేమానికి కృషి

బోడుప్పల్: బ్రాహ్మణ సంక్షేమ సమాజం కోసం కృషి చేస్తామని బోడుప్పల్ అఖిల బ్రాహ్మణ వికాస సమితి అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు అన్నారు. బోడుప్పల్ అఖిల బ్రాహ్మణ వికాస సమితి భవనంలో జరిగిన బ్రాహ్మణ సంఘం వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అర్హులైన మహిళలకు కుటీర పరిశ్రమలో ఎంబ్రాయిడరీ, టైలరింగ్, జూట్ బ్యాగ్స్, కొవ్వొత్తులు, గాజుల తయారీ శిక్షణ ఇవ్వాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నందకుమార్‌జోషి, కోశాధిరాని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న సంఘం ప్రతినిధులు

అల్వాల్‌లో పోలీసుల కవాతు



అల్వాల్: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అల్వాల్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించకుండా, ఓటర్లను ప్రభావితం చేయకుండా పార్టీలు ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు.


నిత్యసత్యానాయుడు 9.7 | వసుంధర 9.5 | ఉన్నతి 9.5 | దివ్య 9.3 | భార్గవి 9.3 | అక్షిత 9.3 | రేవతి 9.5 | శివకుమార్ 9.8 | వైష్ణవి 10

నిషా 9.8 | హాసిని 9.3 | బి. సింధు 9.5 | డి. దేవకుమారి 9.0 | పి. ప్రీతి 8.8 | ఎస్. జస్వంత్ 8.7 | సాయివెంకట 9.7 | కె. ప్రవళిక 9.2 | ఎ. ఉమాలక్ష్మీ 9.2

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ

మల్కాజిగిరి: పదో తరగతి ఫలితాల్లో మల్కాజిగిరి, అల్వాల్ మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మల్కాజిగిరి మండల పరిధిలో 399 మంది విద్యార్థులకు 255 మంది (64 శాతం), అల్వాల్ మండల పరిధిలో 324 మందికి 232 మంది(71 శాతం) ఉత్తీర్ణులయ్యారు. మల్కాజిగిరి బాలికల పాఠశాలలో చదువుతున్న నిత్య సత్యనాయుడు విద్యార్థిని 9.7, ఉన్నతి 9.5, దివ్య 9.3, జిల్లా పరిషత్ హైస్కూల్ మచ్చ బొల్లారం పాఠశాలకు చెందిన టేకురాళ్ల వసుంధర 9.5, జెడ్పీహెచ్‌ఎస్ యాప్రాల్‌కు చెందిన భార్గవి 9.3, జెడ్పీహెచ్‌ఎస్ బాలికల అల్వాల్‌కు చెందిన అక్షిత 9.3 జీపీఏ సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన ఉత్తీర్ణత

రామంతాపూర్: ఉప్పల్ సర్కిల్‌లోని రామంతాపూర్, హబ్సిగూడ, చిలుకానగర్, ఉప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. రామంతాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 130 మంది విద్యార్థులు హాజరు కాగా 89 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రేవతి అనే విద్యార్థిని 9.5 జీపీఏ సాధించింది. ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో 121 మంది విద్యార్థులు హాజరు కాగా 82 మంది ఉత్తీర్ణత సాధించారు. హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలో 22 మంది హాజరు కాగా 16 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాల్లో 84 శాతం ఉత్తీర్ణత సాధించి సత్తాచాటారు. టి.శివకుమార్ 9.8 జీపీఏ సాధించి మేడిపల్లి మండలం ప్రభుత్వ పాఠశాలల్లో మొదటిస్థానంలో నిచిచాడు. పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలో 38 మంది పరీక్షలకు హాజరుకాగా 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం సత్యప్రసాద్ తెలిపారు.

కాప్రా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సత్తా

కాప్రా: కాప్రా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 74 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ః ప్రస్తుతం విడుదలైన ఫలితాల్లో 9.7 జీపీఏతో స్కూల్ టాపర్‌గా జి. అజయ్‌కుమార్ నిలిచారు. తరువాతి స్థానంలో ఆర్. ప్రసన్నలక్ష్మీ 9.5, అనూష 9.5, ఎం. మయూరి 9.3, ఆర్. మానస, పి. నందిని, బి. ప్రసన్న, బి. ప్రవళిక, ఎస్.కె. షోయబ్, కె. భానుప్రకాష్, ఆర్. రాజేష్, నవీన్‌కుమార్ 9.2 జీపీఏ సాధించగా, కె. ధనుష్‌చారి 9.0 జీఐఏ సాధించిట్లు హెచ్‌ఎం రాము తెలిపారు.

ఘట్‌కేసర్ మండలంలో 72 శాతం ఉత్తీర్ణత

ఘట్‌కేసర్: పదో తరగతి ఫలితాల్లో ఘట్‌కేసర్ మండలంలో 72 ఉత్తీర్ణత సాధించారు. అవుషాపూర్ మెరిట్ హైస్కూల్ విద్యార్థిని మచ్చ వైష్ణవి 10/10 పాయింట్లు, పట్టణంలోని జెడ్పీ బాలికల పాఠశాలకు చెందిన మంచాల నిషా 9.8 పాయింట్లు, హాసిని 9. 3 పాయింట్లు, మేఘన 9.2, ఎదులాబాద్‌కు చెందిన కుమారి 9.2 పాయింట్లు సాధించారు.

చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో...

కుషాయిగూడ: చర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో 57 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 41 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో బాసబోయిన సింధు 9.5, దోమకొండ దేవకుమారి 9, పల్లపు ప్రీతి 8.8, నెయ్యాల జస్వంత్ 8.7 పాయింట్లు సాధించనట్లు తెలిపారు.

కుషాయిగూడ విద్యార్థుల ప్రతిభ

కుషాయిగూడ: కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో 60 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం పాపిరెడ్డి తెలిపారు. మొత్తం 154 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 93 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించనట్లు పేర్కొన్నారు. వారిలో వి. గీతిక, ఎస్.అఖిల, కె.దేవేందర్ 9.2, కె.శరణ్య, ఎ.వినయ్, ఆర్. యామిని 9.0 పాయింట్లు సాధించినట్లు తెలిపారు.

మల్లాపూర్ హైస్కూల్ విద్యార్థులు

మల్లాపూర్: పదో తరగతి పరీక్షాఫలితాల్లో మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. తెలుగు, ఇంగ్లీషు మీడియంలో 115 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇంగ్లీషు మీడియంలో 90 మందికి గాను 73 మంది పాసయ్యారు. తెలుగు మీడియంలో 25 మందికి 11 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలలో మొత్తం 83 మంది పాసయ్యారు. 72 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసుకుంది. పాఠశాల టాపర్‌గా బి.సాయి వెంకట కుమార్ 9.7 జీపీఏ, ప్రవళిక 9.2, ఉమాలక్ష్మి, 9.2, గీతా నాగదేవి 8.8, వరలక్ష్మి, 8.8 దినేష్, 8.8 జీపీఏ సాధించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరిరెడ్డి అభినందించారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నేతలు



బోడుప్పల్: బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మంగళవారం బోడుప్పల్ నేతలు కలిశారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయం సాధించడానికి అనుసరించిన వ్యూహంపై చర్చించారు. కార్యకర్తలు, నాయకులు సమష్టిగా కృషి చేసి లక్ష్మారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కేటీఆర్ సూచించినట్లు నేతలు వెల్లడించారు. కేటీఆర్‌ను కలిసినవారిలో బోడుప్పల్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, కార్పొరేటర్ చీరాల నర్సింహ్మ, నేతలు రాంచంద్రారెడ్డి, చక్రపాణిగౌడ్, శ్రీధర్‌గౌడ్ తదితరులున్నారు.

చండీహోమం



ఉప్పల్: చిలుకానగర్ డివిజన్ పరిధిలోని ధర్మపురి కాలనీలోని సాయిబాబా ఆలయ రజితోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఛండీ హోమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరైయారు.

భారీ మెజారిటీతో 'రాగిడి'ని గెలిపించుకుందాం


సమావేశంలో మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి: మల్కాజిగిరి లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుందామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్, మల్కాజిగిరి డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల కన్న ఎక్కువ మెజారిటీ సాధించాలంటే పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్లను కలవాల్సిన అవసరముందన్నారు. పది సంవత్సరాల కేసీఆర్ సుపరిపాలన, నాలుగు నెలల రేవంత్‌రెడ్డి అసమర్థ పాలన గురించి ప్రజలకు వివరించాలన్నారు. సమావేశంలో కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, జెఏసీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి మొసలి శ్రీనివాస్‌రెడ్డి



మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ అశోక్‌నగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నేత మొసలి శ్రీనివాస్‌రెడ్డి సొంతగూటి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. శ్రీనివాస్‌రెడ్డితోపాటు గడ్డం సాయికిరణ్, పెరుమల్ల నాగరాజు, బొల్ల రాజు, సాయిబాబా, శేఖర్ తదితరులు చేరారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పట్నం సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి, మల్లాపూర్ డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి సింగిరెడ్డి ధన్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు.